ఎ1/647/2025 (ఇ.99412)

**నోటిఫికేషన్ నెం:1/2025-26, తేది : 31 -03- 2026**

**విభిన్న ప్రతిభావంతులు (దివ్యాంగులు) బ్యాక్ లాగ్ ఉద్యోగాల ప్రకటన – ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా 2025-26**

వివిధ శాఖలలో బ్యాక్ లాగ్ ఉద్యోగ నియామకం గురించి ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన అర్హులైన నిరుద్యోగ విభిన్న ప్రతిభావంతుల (దివ్యాంగుల) నుండి ఈ క్రింద తెలిపిన వివిధ కేటగిరీలకు రిజర్వ్ చేయబడిన 29 బ్యాక్ లాగ్ పోస్టులకై దరఖాస్తులు ఆహ్వానించడమైనది. దరఖాస్తు చివరి తేది : 21 -04- 2026 సాయంత్రం 5-00 గం.ల లోపు. దరఖాస్తు చేసే అభ్యర్థి వయస్సు 01-07-2026 నాటికి 18 సంవత్సరముల పైబడి, గరిష్టముగా తేది: 01-07-2026 నాటికి 52 (42 +10) సంవత్సరములు దాటి ఉండరాదు. (G.O.Ms. No.109, Dt.08-10-2025 of the General Administration (SER-A) Dept. and G.O.Ms. No.19, Dt.02-08-2021 of the Department for Women, Children, Differently Abled and Senior Citizens (Prog.II))

ఈ క్రింద ప్రకటించబడిన ఖాళీలు అన్నియూ పూర్తిగా ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా స్థానికత కలిగిన వారికి మాత్రమే ఇవ్వబడును.

| క్ర. సం. | పోస్టు పేరు | దివ్యాంగ కేటగిరి వారీగా ఉద్యోగ ఖాళీల సంఖ్య (సుమారుగా) | | | | | కావలసిన విద్యార్హతలు / ఎంపిక విధానము |
|---|---|---|---|---|---|---|---|
| | | అంధులు | బధిరులు | శారీరక వైకల్యము కలిగిన వారు | ఆటిజం, మేధో వైకల్యం, నిర్దిష్ట అభ్యాస వైకల్యం, మానసిక అనారోగ్యం మరియు బహుళ వైకల్యాలు | మొత్తము | |
| అ) గ్రూపు – 4 (డి.యస్.సి) : | | | | | | | |
| 1. | జూనియర్ అసిస్టెంట్ (జూనియర్ ఆఫీస్ అసిస్టెంట్) | 4 (జనరల్) | 8 (జనరల్) | 1 (జనరల్) | 1 (జనరల్) | 14 (జనరల్) | గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు కంప్యూటర్ ఆటోమేషన్ పరిజ్ఞానము. |
| 2. | టైపిస్ట్ (జూనియర్ ఆఫీస్ అసిస్టెంట్) | 1 (జనరల్) | 2 (జనరల్) | - | - | 3 (జనరల్)- | గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు కంప్యూటర్ ఆటోమేషన్ పరిజ్ఞానము. (G.O.Ms.No. 26, Dated.12.03.2024 of the General Administration (SER.B) Department) |
| మొత్తం | | 5 (జనరల్) | 10 (జనరల్) | 1 (జనరల్) | 1 (జనరల్) | 17 17 - (జనరల్) | |
| ఆ) గ్రూపు – 4 మినహా (ఓ.డి.యస్.సి) : | | | | | | | |
| 1 | ఆఫీస్ సబార్డినేట్ | 2 (జనరల్) | 4 (జనరల్) | 4 (జనరల్) | 1 (జనరల్) | 11 (జనరల్) | 7 వ తరగతి ఉత్తీర్ణత |
| 2 | గ్యాంగ్ మజ్దూర్ | - | 1 (జనరల్) | - | - | 1 (జనరల్) | 7 వ తరగతి ఉత్తీర్ణత |
| మొత్తం | | 2 (జనరల్) | 5 (జనరల్) | 4 (జనరల్) | 1 (జనరల్) | 12 12- (జనరల్) | |

**సూచనలు :**

| | |
|---|---|
| 1. | దరఖాస్తు చేసే అభ్యర్థి వయస్సు 01-07-2026 నాటికి 18 సంవత్సరముల పైబడి, గరిష్టముగా తేది: 01-07-2026 నాటికి 52 (42 +10) సంవత్సరములు దాటి ఉండరాదు. |

Scanned with OKEN Scanner

| | |
|---|---|
| 2. | సదరం వైద్య ధ్రువీకరణ పత్రం జిల్లా మెడికల్ బోర్డు వారిచే జారీ చేయబడిన దృష్టి లోపం (అంధులు); శారీరక (చలన)/ మరియు మేధో వైకల్యము, నిర్దిష్ట అభ్యాస వైకల్యము, మానసిక అనారోగ్యం మరియు బహుళ వైకల్యాలు గల వారైతే వైకల్య శాతం కనీసం వైకల్యం 40% ఉండ వలెను. బధిరుల (మూగ, చెవుడు) విషయంలో దివ్యాంగుల హక్కుల చట్టం – 2016 ప్రకారం రెండు చెవులలో స్పీచ్ ఫ్రీక్వెన్సీలో 70 db వినికిడి లోపం ఉన్న వ్యక్తులు మరియు వినికిడి కష్టం అనగా రెండు చెవులలో స్పీచ్ ఫ్రీక్వెన్సీ 60 db నుండి 70 db వినికిడి లోపం ఉన్న వ్యక్తులు. |
| 3. | ఒకే అభ్యర్థి ఒకటి కన్నా ఎక్కువ పోస్టులకు దరఖాస్తు చేయదలచిన ప్రతి పోస్ట్ నకు విడి విడిగా దరఖాస్తు చేయవలెను. |
| 4. | అభ్యర్థి నిర్దేశిత దరఖాస్తుతో పాటు (1) పుట్టిన తేదీ ధ్రువ పత్రము, (2) రీ వెరిఫికేషన్ సదరం వైద్య ధ్రువీకరణ పత్రము, అది లేని యడల సదరం వైద్య ధ్రువీకరణ పత్రము, (3) విద్యార్హతల ధ్రువీకరణ పత్రములు, (4) ఎంప్లాయి మెంట్ కార్డు, (5) 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు స్టడీ ధ్రువ పత్రములు, (6) కుల ధ్రువీకరణ పత్రము (7) స్థిర నివాస ధ్రువీకరణ పత్రము (8) రేషన్ కార్డు, ఆధార్ కార్డు స్వీయ ధ్రువీకరణతో మరియు (9) పాస్ పోర్ట్ సైజు ఫోటో మొదలగు వాటి ప్రతులపై గెజిటెడ్ అధికారిచే అటెస్ట్ చేయించి పూర్తి చేసిన దరఖాస్తును "సహాయ సంచాలకులు, విభిన్న ప్రతిభావంతులు మరియు వృద్ధుల సంక్షేమ శాఖ, కల్లెక్టరేట్ ప్రాంగణము, ఏలూరునకు తేది21-4-2026 సాయంత్రం 5-00 గంటలలోగా స్వయంగా కాని లేదా తన ప్రతినిధితో కాని వచ్చి దరఖాస్తును పరిశీలింప జేసుకొని సమర్పించి రశీదు పొందగలరు. గడువు తేదీ తదుపరి అందిన దరఖాస్తులు స్వీకరించ బడవు. |
| 5. | ఎంపిక విధానము:- (అ) గ్రూపు – IV :: (డి.ఎస్.సి.) నందు చూపిన పోస్టులకు సంబంధిత విద్యార్హతలో సాధించిన మార్కుల మెరిట్ ఆధారంగా ఎంపిక చేయబడును మరియు క్రమ సంఖ్య (1) నుండి (2) వరకు ఉన్న పోస్టులకు జిల్లా కలెక్టర్ వారిచే నిర్వహించు (Proficiency In Office Automation with usage of Computers and Associates Software Test ఉత్తీర్ణత సాధించ వలెను. అభ్యర్ధులకు మెరిట్ సమానంగా వచ్చినచో అధిక అంగ వైకల్యము గల అభ్యర్థులకు ఎంపికలో ప్రాధాన్యత కల్పించ బడును.<br>(అ) గ్రూపు – IV మినహా :: (ఓ.డి.ఎస్.సి.) నందు చూపిన పోస్టులకు అభ్యర్ధుల వయస్సు, అంగ వైకల్యము మరియు ఎంప్లాయిమెంట్ సీనియారిటీకి మార్కులు కేటాయిస్తూ మెరిట్ నిర్ణయించ బడుతుంది. అనగా వైకల్య శాతానికి – 20 మార్కులు, వయస్సునకు – 20 మార్కులు మరియు ఎంప్లాయి మెంట్ సీనియారిటీకి – 10 మార్కులు యిచ్చి వాటి మొత్తంపై వచ్చిన మార్కులు ఆధారంగా మెరిట్ లిస్టు ప్రకటించబడును. |
| 6. | కనీస విద్యార్హత / సాంకేతిక విద్యార్హతలకు సంబంధించిన ఉత్తీర్ణత మార్కుల ధ్రువీకరణ పత్రములు తప్పనిసరిగా జత పరచ వలెను. అట్లు జతచేయబడని దరఖాస్తులు తిరస్కరించ బడును. |
| 7. | అభ్యర్థులు స్థానికతకు సంబంధించి 4వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదివిన జిల్లాను స్థానిక జిల్లాగా పరిగణించ బడును. ప్రత్యేక పాఠశాలల్లో చదివిన అంధులు మరియు బధిర అభ్యర్థులు స్థానికతకు సంబంధించి వారియొక్క తల్లిదండ్రుల స్థిర నివాసమును (ధ్రువీకరణ పత్రము ద్వారా) అభ్యర్థుల యొక్క స్థానిక జిల్లా పరిగణించ బడును. ఒక వేళ పాఠశాలల్లో చదవని పక్షములో ఆ ఏడు సంవత్సరముల కాలానికి సంబంధించి, తత్సంబంధిత తహసీల్దార్ చే ధ్రువీకరణ పత్రము జత చేయాలి. |
| 8. | ప్రభుత్వము నియమించిన రాష్ట్రస్థాయి అప్పిలేట్ ట్రిబ్యునల్ / మెడికల్ బోర్డు వారు ధ్రువీకరించిన అంగ వైకల్య శాతం మాత్రమే పరిగణ లోనికి తీసుకొని నియామకం చేయబడును. |
| 9. | అర్హత లేని మరియు అసంపూర్తి దరఖాస్తులపై ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలు చేయబడవు |
| 10. | ఏ పోస్టునకు ఎంపిక అయిన అభ్యర్థి అట్టి ఉద్యోగానికి సంబంధించిన విధులు తానే ఖచ్చితముగా నిర్వర్తించ వలసి |

Scanned with OKEN Scanner

| | |
|---|---|
| | ఉంటుంది. విధి నిర్వహణలో వైఫల్యము కారణము చూపి విధులు నిర్వహించలేను అనరాదు. |
| 11. | ఏ కారణం చేతనైన ప్రకటించిన అభ్యర్థి తిరస్కరణకు గురైతే మెరిట్ లిస్టు లోని తర్వాత అభ్యర్థిని పరిగణ లోనికి తీసుకొనబడుతుంది |
| 12. | ఇదివరకే ప్రభుత్వ ఉద్యోగులైన అభ్యర్థులు ఈ ప్రకటనను అనుసరించి దరఖాస్తు చేయదలచినచో సంబంధిత అధికారి అనుమతి పత్రము (NOC)తో మాత్రమే దరఖాస్తు చేసుకొనవలెను లేని ఎడల దరఖాస్తు తిరస్కరించ బడును. |
| 13. | ఈ ప్రకటన లోని ఉద్యోగాల సంఖ్య తగ్గవచ్చు లేదా పెరగవచ్చు మరియు మార్పులు, చేర్పులు లేదా పూర్తి ప్రకటనను రద్దు పరిచే అధికారం జిల్లా కలెక్టర్ వారికి కలదు. |
| 14 | పూర్తి చేయబడిన దరఖాస్తులు సహాయ సంచాలకులు, విభిన్న ప్రతిభావంతుల, హిజ్రాల మరియు వయో వృద్ధుల సంక్షేమ శాఖ కార్యాలయం, కలెక్టరేట్ ప్రాంగణము, ఏలూరు, ఏలూరు జిల్లా వారి చిరునామాకు కార్యాలయపు పనిదినములలో తేది 21-04-2026 సాయంత్రం గం.5-00లలోపు స్వయంగా గాని లేదా పోస్టుద్వారా గాని అందజేయవలెను. గడువు తేదీ తదుపరి అందిన దరఖాస్తులు స్వీకరించ బడవు. |
| 15. | ఈ బ్యాక్ లాగ్ ఉద్యోగాల ప్రకటన, సూచనలు మరియు ధరఖాస్తు ఫారము http://eluru.ap.gov.in వెబ్ సైట్ లో Recruitments నందు SRD-Backlog Vacancies Notification for Differently Abled persons – 2025-2026 లో పొందగలరు. |

జిల్లా కలెక్టర్,
ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా.

Digitally signed by
K VETRISELVI
Date: 31-03-2026
19:01:46

Scanned with OKEN Scanner